# బాల కార్మికులకు నాణ్యమైన విద్య, హాస్టల్ వసతి కల్పించాలి..కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



కోదాడ సూర్యాపేట మే 7(వుదయం) జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.బుధవారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలిమినేషన్ ఏరాడిక్షన్ అఫ్ చైల్డ్ ఆడాలసెంట్ లేబర్ డిస్ట్రిక్ట్ టాస్క్ పోర్స్ కమిటీకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలని పనులలో పెట్టుకుంటే యజమానులపై కేస్ తో పాటు జరిమానా వేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు.వచ్చే 15 రోజులలో తహసీల్దార్ లు, ఎంపిడిఓ లతో మండల స్థాయి టాస్క్ పోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.ఇటుక బట్టీలు, ఫ్యాక్టరీలలో, దుకాణాలలో ఉన్న బాల కార్మికుల్ని గుర్తించాలని మున్సిపల్ కమిషనర్లు, ట్రేడ్ లైసెన్స్, టాక్స్ వసూలు, శానిటేషన్ చేసేటప్పుడు దుకాణాలలో బాల కార్మికులని గుర్తించాలని, గ్రామాలలో పంచాయతీ సిబ్బంది మహిళ సంఘాలు, అంగన్వాడీ టీచర్లు ద్వారా గుర్తించి మండల స్థాయి టాస్క్ పోర్స్ కి వివరాలు తెలిపితే బాల కార్మికుల్ని బడిలో చేర్పించి, వారికీ హాస్టల్ వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ సమావేశం లో డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు,డిపిఓ యాదయ్య, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ రమణ రావు,డి ఎం హెచ్ ఓ కోటాచలం, ఇండస్ట్రీస్ జి యం సీతారాం నాయక్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మెప్మా పిడి రేణుక, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్,టి ఎస్ ట్రాన్స్కో అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన

మాల మహానాడు నాయకులు



అలంపూర్ మే 7 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఏకైక శక్తి పీఠం అయినా శ్రీ జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ని తెలంగాణ జాతీయ మాల మహానాడు నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి జోగులాంబ అమ్మ వారి అసీస్సులు ఎల్ల వేళల మీకు ఉండాలని కోరారు.అనంతరం మాల జాతి సమస్యలు గురించి తెలియజేశారు

# ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం

శిబిరాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్



మెట్ పల్లి మే 07 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం చౌలమద్ది గ్రామంలో పశువైద్య అండ్ పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఇట్టి శిబిరాన్ని మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు ఈసందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ మాట్లాడుతూ ఆవులు గేదెలు దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు ఈ వ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి ఈ వ్యాధి సోకిన పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని ఈ టీకా వేయించడం వల్ల పాల ఉత్పత్తి తగ్గడం గర్భ స్రావం వంటివి జరగవని ఎట్లాంటి అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలి కుంటు నివారణ కార్యక్రమాన్ని వినియోగించుకొని వ్యాధి నిర్మూలనకు తోడ్పడాలని మనీషా పటేల్ కోరారు కావున మూడు నెలల వయస్సు దాటిన దూడలకు ఆవులు గేదెలకు టీకాలు వేయించాలని సూచించారు ఈకార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య రమాదేవి మురళి ఖాజా ఆఫీస్ సబ్ ఆర్డినేట్ చిరంజన్ దిలీప్ మోహన్ పాడి రైతులు శేఖర్ సంజీవ్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అందే మారుతి తదితరులు పాల్గొన్నారు

# పాకిస్తాన్,బంగ్లా పౌరులను తక్షణమే వారి స్వస్థలాలకు పంపాలి



ధర్మపురి మే 07(వుదయం విలేకరి): జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో ధర్మపురి మండల,పట్టణ వ్యాప్తంగా ఉన్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ పౌరులను తక్షణమే ప్రభుత్వం వారి స్వస్థలాలకు పంపించాలని కోరుతూ బుధవారం ధర్మపురి పట్టణ,మండల గాజు భాస్కర్ కుమ్మరి తిరుపతి లు మున్సిపల్ కమిషనర్, ధర్మపురి తాహసిల్దార్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని విచ్చిన్నం చేసే కుట్ర లో భాగంగా పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో 26 మంది హిందూ యాత్రికులను అకారణంగా చంపిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ఉత్తర్వుల ప్రకారం తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పాకిస్తాన్ బంగ్లాదేశ్ రోహ్యింగాల ను గుర్తించి తక్షణమే వారి దేశాలకు పంపించాలని, ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పాకిస్తాన్ బంగ్లాదేశీయులని గుర్తించి అధికారులకు సమాచారం అందించాలని దేశభద్రతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్ ,మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, బండారి లక్ష్మణ్, బెజ్జారపు లవన్, ముత్యపు రమేష్, పిల్లర్ల సురేందర్, స్తంభంకాడి శ్యామ్, తిరుమందా సత్యనారాయణ, మండలోజి సూరజ్, సుంకు మధుసూదన్, కాశెట్టి హరీష్, వెలగందుల ప్రణీత్, ఠాగూర్ రాకేష్, కలకోట రాజు, బొల్లారం ఈశ్వర్,సీనియర్ నాయకులు గడ్డం శంకర్, కోడిగంటి కిరణ్, కామెర ప్రభాకర్, పుప్పాల శ్రీనివాస్, ఓగేటి అంజన్న, ఉయ్యాల వెంకటేష్ ,కోల గంగాధర్ ,మైదాము రాజకుమార్ ,జెల్లా వినోద్, ఉయ్యాల శివకృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటిన డిసిపి భాస్కర్



జన్నారం, మే 7(వుదయం విలేకరి) రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు వ్యక్తులను ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు మంచిర్యాల డిసిపి ఎగిడి భాస్కర్.జన్నారం మండలంలోని పైడిపల్లి - చింతగూడ గ్రామాల మధ్య బుధవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల పట్టణం విద్యానగర్ కాలనీకి చెందిన మాచర్ల వెంకటేష్,మాచర్ల బాపు రావు లు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వాహనం అదుపుతప్పి పడిపోవడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి.కాగా అదే సమయంలో జన్నారం పోలీస్ స్టేషన్ కు వస్తున్న డీసీపీ భాస్కర్ సంఘటన స్థలం వద్ద ఆగి బాధితులను ఆస్పత్రికి తరలించారు.దీంతో డీసీపీని,పోలీసులను పలువురు అభినందించారు.

# అక్రమ వలసదారులను గుర్తించి వారి వారి ప్రదేశాలకు పంపించండి.

ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించిన భారతీయ జనతా పార్టీ నేతలు



కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో పలు ప్రాంతాల్లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ బంగ్లాదేశ్ విదేశీయులను గుర్తించి వారి దేశాలకు పంపించాలని కోరుతూ కోరుట్ల పట్టణ ఆర్డీఓ కార్యాలయంలో పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ఇటీవల పాకిస్తాన్ బంగ్లాదేశ్ నుండి అక్రమంగా ప్రవేశించిన వలసదారులు ఉన్నారన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని వీరి వల్ల భద్రత సమస్యలు భవిష్యత్తులో సామాజిక అవాంఛనీయతలు ఏర్పడే అవకాశం ఉన్నందున రెవెన్యూ డివిజన్ అధికారి వెంటనే స్పందించి వలసదారులుగా వచ్చి అక్రమంగా నిర్వహిస్తున్నటువంటి విదేశీయులను గుర్తించి వారి ఆధారిత పత్రం లను విచారణ చేసి వారిని చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని వారి వారి దేశాలకు పంపించవలసింది గా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారిని కోరారు ఇట్టి విషయాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని సవినయంగా మనవి చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ జిల్లా నాయకులు ఇందూరి తిరుమల వాసు ఎర్ర రాజేందర్ ఓల్లోజి నగేష్ సాగిడే మహేష్ భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షులు కళాల సాయిచంద్ మేకల గణేష్ ధర్మ సంతోష్ మండల నాయకులు రాజేందర్ రెడ్డి ప్రశాంత్ రాహుల్ గౌడ్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి



గద్వాల మే 7 (వుదయం ప్రతినిధి) వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందు తూ పాఠ్య పాఠ్యేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల్ లో హైదరాబాద్ లెర్న్ ఓరామ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వం సమ్మర్ క్యాంప్ ని బుధవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో పుస్తకాలకే పరిమితమైన విద్యార్థులను ఎంతో సంతోషకరంగా ఎన్నో రకాల అంశాలతో వారి నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ క్యాంపు ఉపయోగపడుతుందని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ పత్తి శ్రీధర్ మాట్లాడుతూ గద్వాల్ జిల్లా విద్యార్థులకు మొట్టమొదటిసారిగా రోబోటిక్స్ , ఏఐ టెక్నాలజీ వంటి ప్రతిష్టాత్మకమైన ప్రోగ్రామ్స్ ని అందించి వారిని కంప్యూటర్ రంగంలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు బాబు నాయుడు, బీచుపల్లి, ప్రదీప్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపల్స్ రత్నం ,రియాజ్, తదితరులు పాల్గొన్నారు

# ఠాగూర్ స్టేడియంలో ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలు



రామకృష్ణాపూర్/మే 07 (వుదయం ప్రతినిధి) ఈ నెల 10, 11 వ తేదీల్లో ఆర్ ఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలను స్థానిక ఠాగూర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు పట్టణ ఎస్సై రాజశేఖర్, మున్సిపల్ కమీషనర్ రాజు తెలిపారు. బుధవారం స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. యువత చెడు మార్గాలను ఎంచుకోకుండా క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. పట్టణంలో ఉన్నటువంటి పిఇటిలు, సీనియర్ క్రీడాకారుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ పోటీలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సమ్మయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, వసుధ హాస్పిటల్ ఛైర్మెన్ ప్రశాంత్, కోఆర్డినేటర్ శివ, టిఈటి లు బెల్లం శ్రీనివాస్, కుమార్, రంజిత్, రాజేశం, రవి, రాంమోహన్ పాల్గొన్నారు.

# రస బాసాగా జిల్లా కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం.

జువాడి వర్సెస్ సుజిత్ రావు



జగిత్యాల మే 07 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఏపీ కన్వెన్షన్ హాల్లో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం రసాబాసాగా సాగింది ఈ సమావేశానికి పిసిసి పరిశీలకులుగా వచ్చిన విశ్వనాథ్ కత్తి వెంకటస్వామి సాక్షిగా పార్టీ వర్గ పోరు బయటపడింది కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు వర్గీయులు కల్వకుంట్ల సుజిత్ రావు వర్గీయుల మధ్య తీవ్ర వాద్వివాదం చోటుచేసుకుంది మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవిని బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వ్యక్తికి ఎలా ఇస్తారని పార్టీలో మొదటి నుండి ఉన్న వారికి అన్యాయం చేస్తారని జువ్వాడి వర్గీయులు వివాదం చేయగా అదే రీతిలో సుజిత్ రావు వర్గీయులు వెదురు దాడికి దిగారు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ స్టేజి మీద కూర్చోవడంతో మొదలైన గొడవ ఒక దశలో కొట్టుకునే స్థితికి వచ్చింది దీంతో గొడవ పెద్దది కాకముందే ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జోక్యం చేసుకొని వివాదాన్ని సద్దుమనిగేలా చేశారు అనంతరం సుజిత్ రావు వర్గీయులు సమావేశం నుండి వెళ్లిపోయారు సమావేశం నుండి బయటకు వచ్చిన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని ఉన్న మాకు న్యాయం చేయడం లేదని పార్టీలు మారిన వ్యక్తులు ప్రశ్నించేదేంటని మెట్పల్లి వ్యాసా మార్కెట్ కమిటీ చైర్మెన్ పూన గోవర్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు పార్టీ టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్గా పోటీ చేసి ఆ తర్వాత టిఆర్ఎస్ పార్టీకి వెళ్లిన విషయం నిజం కాదా బిజెపి వాళ్ళతో కలిసింది నిజం కాదా పార్టీలు మారిన మీకు ప్రశ్నించే హక్కు లేదన్నారు

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

బడిబాట కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్యామలరావు





మధిర,మే 7 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని దెందుకూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్యామలారావు అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధి దెందుకూరు గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్యామల రావు మాట్లాడుతూ,ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు.ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉన్నాయని, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రైవేట్ పాఠశాలకు పంపి ఆర్థికంగా నష్టపోకూడదని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని తల్లిదండ్రులను కోరారు.ఫీజుల రూపంలో ప్రవేటు పాఠశాలకు చెల్లించే నగదును పొదుపు చేసినట్లయితే భవిష్యత్తులో పిల్లల పై చదువుకు ఉపయోగపడుతుందని తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య,నోటు పుస్తకాలు, రెండు జతల బట్టలు ఇవ్వడంతో పాటు అల్పాహారం,రాగిజావ, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్నభోజనం ఉంటుందన్నారు.దీనితో పాటు స్కాలర్షిప్ అవకాశం కూడా ఉంటుందని వివరించారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.సునీత,నాగరాజు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వాసవి మాత జయంతి వేడుకలు



బెల్లంపల్లి, మే7 (వుదయం ప్రతినిధి) వాసవి కన్యక పరమేశ్వరి జయంతి సందర్భంగా బుధవారం తాండూరు మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకం అర్చన కుంకుమ పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పూజారిచే అందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఎలాంటి ఆటంకులు లేకుండా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా వి 107 ఏ కార్పొరేట్ వైస్ చైర్మన్ గోల్డెన్ స్టార్ సంతోష్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షులు బోనగిరి చంద్రశేఖర్, వాసవి క్లబ్ అధ్యక్షులు మైలారపు మధుసూదన్, పూర్వ అధ్యక్షురాలు మైలారపు అక్షయ, సభ్యులు లచ్చయ్య సంతోష్ సత్యనారాయణ రమేష్ హేమలత సువర్ణ విజయ సునీత ఇందిరమ్మ విజయలక్ష్మి ఆలయ ప్రధాన అర్చకులు వినాయక రావు మాధవి తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినలి ఐకెపి వారి ఆధ్వర్యంలో



గద్వాల మే 07 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం నందిన్నె గ్రామంలో ఐకెపి వారి ఆధ్వర్యంలో నందిన్నె గ్రామం పెద్ద మనుషులు కలిసి బుధవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సప్లయర్ ఆంజనేయులు మహాదేవ మాట్లాడుతూ నాణ్యమైన ఉత్పత్తికి కేటి దొడ్డి మండలం నందిన్నె గ్రామం వరి ధాన్యం పండించడంలో ఎంతో ప్రసిద్ధి గాంచింది అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సప్లయర్ ఆంజనేయులు మహాదేవ పేర్కొనడం జరిగింది సన్న రకాలకు బోనస్ 500 రూపాయలుతేమశాతం 17 ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320 రూపాయలు సాధారణ వరి ధాన్యానికి 2300 రూపాయలు వద్ల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోగలరు రైతులు పండించిన పంటను స్వయంగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలన్నారు కొనుగోలు కేంద్రం దగ్గర మధ్యవర్తులకు దళారులకు సంప్రదించకుండా నేరుగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి విక్రయించాలన్నారు కొనుగోలు కేంద్రం దగ్గర ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని గ్రామ పెద్దలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రైతులు మహిళలు మహిళా సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు

## పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడి..

**–పోలీసుల అదుపులో 6 గురు 26 వేల 60 రూపాయలు స్వాధీనం...**



ధర్మపురి మే 07 (వుదయం విలేకరి) ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంతపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిసిఎస్ పోలీసు లు దాడి చేశారు పేకాట ఆడుతున్న 6గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 26 వేల 60 రూపాయల నగదు 6 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని ధర్మపురి పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది జిల్లా సుపరెండేంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాలతో అక్రమ అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు ఈకార్యక్రమంలో కానిస్టేబుల్స్ రమేష్ ఆఫ్రోజ్ కమలాకర్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా వాసవి అమ్మవారి జయంతి...





కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా కోరుట్ల వాసవి ఆలయంలో వైశ్య సంఘ అధ్యక్షులు మోటూరి రాజు ఆధ్వర్యంలో మొదట వాసవి అమ్మ వారి ఉత్సవమూర్తికి ఫల పంచామృతాలతో అభిషేకాలు అర్చకులు పాలెపు రాముశర్మ వైదిక నిర్వహణలో నిర్వహించారు అనంతరం హవన కార్యక్రమం వాసవి అమ్మవారి పారాయణం కుంకుమ పూజ నిర్వహించారు ఈ సందర్భంగా వనిత క్లబ్ ఆధ్వర్యంలో వాసవి అమ్మవారికి పూలు పండ్లు వస్త్రాలను సమర్పించారు ఈ ఉత్సవంలో పెద్ద ఎత్తున వైశ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బుడికే శ్రీకాంత్ కోశాధికారి నీలి సంతోష్ వెంకటేశ్వర దేవాలయ డైరెక్టర్ నేతి శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు నీలి కాశీనాథ్ నీలి మధు వనిత క్లబ్ కార్యదర్శి ముత్యపు మంజుల కోశాధికారి గుడిసె శివజ్యోతి ఆవోపా అధ్యక్షులు కోటగిరి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి.

**–విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి...**
**–మెట్పల్లి కోరుట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ...**
**–జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల మే 07 (వుదయం ప్రతినిధి) ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ సూచించారు బుధవారం మెట్పల్లి కోరుట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరును విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్ క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు రికార్డ్ రూమ్ రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు డిఎస్పి రాములు సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి.

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**





కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఏపీ కన్వెన్షన్ హాల్లో బుధవారం జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ పరిశీలకులు కత్తి వెంకటస్వామి అంజన్ కుమార్ ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి జిల్లా ఎస్సీ బీసీ కిసాన్ సెల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విచ్చేశారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం పార్టీ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామ మండల బ్లాక్ కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎంపిక కొరకు విధివిధానాల ప్రకటన తదితర అంశాలపై చర్చించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాల ఫలాలు ప్రతి గడపగడపకు చేరవేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందన్నారు పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి అండగా ఉంటామని పార్టీ పదవుల విషయంలో కూడా పార్టీ గెలుపు కొరకు కష్టపడిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలన్నారు ఎక్కడైనా ఎలాంటి లోపాలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కత్తి వెంకటస్వామి అంజన్ కుమార్ ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి కరంచంద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### నూతన ఆలయానికి దర్వాజా ప్రారంభోత్సవం కార్యక్రమం

మిర్యాలగూడ, మే 7(ఏ.ఎం.ఎస్): మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ ఎనిమిదో వార్డులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ అమ్మవారి ఆలయానికి వార్డు ప్రజల సమక్షంలో దర్వాజా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ 8వ వార్డు సభ్యులు రమావత్ కమల్య నాయక్, పంతు నాయక్, శంకర్ నాయక్, ఆంగోతు హ్యాపీ నాయక్, భాస్కర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మండల బీజేపీ అధ్యక్షులుగా మేడవేణి శ్రీధర్

**బీజేపీ నేతల హర్షం...**



జగిత్యాల మే 07 (వుదయం ప్రతినిధి) బీజేపీ బలోపేతానికి నిరంతరం కృషి చేయడం గడప గడపకు బిజెపిని చేర్చడంలో బీజేపీ శ్రేణులతో కలిసి పని చేయడమే మరోసారి బుగ్గారం మండల బీజేపీ అధ్యక్షులుగా మేడవేణి శ్రీధర్ నియామకానికి దోహదపడిందని స్థానిక బీజేపీ శ్రేణులు చర్చించుకొంటున్నారు బుధవారం బుగ్గారం మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా మేడవేణి శ్రీధర్ పేరు ప్రకటించగానే అక్కడి బీజేపీ శ్రేణుల్లో సంతోషం మొదలైంది బుగ్గారం మండల పరిధిలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం నిరంతరం చేసిన కృషికి పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం శ్రేణులకు ఎల్లప్పుడు అందుబాటులోకి ఉండడమే మరోసారి మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా మేడవేణి శ్రీధర్ నియామకానికి కారణమని స్థానికులు చర్చించుకొంటున్నారు

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన నరేష్



మెట్ పల్లి మే 07 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శిరీష అనే మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరమని పేషంట్ బంధువులు ఓనర్ కోసం వెతుకుతూ ఎనుగందిరా ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్పల్లి పట్టణ మెట్రో ఫ్యాషన్ డ్రెస్సెస్ యజమాని భోగా నరేష్ కి సమాచారం తెలుపగా నరేష్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంకు కు వెళ్లి రక్తం దానం చేశారు నరేష్ కి ఎమర్జెన్సీ అని సమాచారం తెలుపగానే వెంటనే షాప్ బంద్ చేసి బ్లడ్ బ్యాంక్ వెళ్లి రక్తదానం చేయడం జరిగింది ఇప్పటివరకు నరేష్ 10 సార్లు రక్తదానం మూడుసార్లు ఇవ్వడం జరిగింది అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన భోగ నరేష్ నీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్త దాన అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ఐక్యుమెంట్స్ అధినేత యాసిన్ భవాని డెకరేషన్ అధినేత మహేందర్ రోగి బంధువులు స్నేహితులు అభినందించారు

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కూన గోవర్ధన్



మెట్ పల్లి మే 07 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణానికి చెందిన బొడ్ల శ్రీనివాస్ తల్లి అలాగే మనం దినపత్రిక విలేఖరి దాసం కిషన్ సోదరుడు రాయికల్ మండలం రామోజీపేటకు చెందిన శ్రీనివాస్ తల్లి గత కొద్ది రోజుల క్రితం భరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఈ పరామర్శలో కూన గోవర్ధన్ తో పాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అంది మారుతి నియోజకవర్గ సెక్రటరీ అమ్ముల పవన్ ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నకిలీ విలేకరి అరెస్ట్

లక్షెట్టిపేట, మే 07 (వుదయం ప్రతినిధి): మండలంలోని శాంతపూర్ గ్రామానికి చెందిన గుర్రాల శశిధర్ రెడ్డి అనే నకిలీ విలేకరిని అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్సై సురేష్ బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు విలేకరి అని చెబుతూ స్వంత తల్లిదండ్రులను ఆస్తి పంపకం విషయంలో నానా ఇబ్బంది పెడుతూ కొట్టడం జరిగిందన్నారు. అంతే కాకుండా నిందితుడు విలేకరి నుండి తొలగించినప్పటికి ప్రజలను బెదిరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తుండటంతో తల్లితండ్రుల పిర్యాదు మేరకు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నిందితుడు గుర్రాల శశిధర్ రెడ్డి అనే నకిలీ విలేకరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి మల్లేష్ యాదవుని సన్మానించిన వాకర్స్ అసోసియేషన్



కోరుట్ల మే 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ మల్లేష్ యాదవ్ ని కేరళ గ్రౌండ్ వాకర్స్ పక్షాన బుధవారం సన్మానించారు అనంతరం అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అన్నం అనిల్ మాట్లాడుతూ 15 సంవత్సరాలు దేశం కోసం అహర్నిశలు కష్టపడి దేశం కోసం ప్రాణాలైనా అర్పించడానికి సిద్ధమై ఆర్మీలో చేరి ఇప్పుడు రిటైర్ అయిన మల్లేష్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ వాకర్స్ పక్షాన సన్మానించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షులు గుండేటి రాజశేఖర్ చింతకింది శేఖర్ బట్టు సునీల్ ఆడెపు వెంకన్న కరణ్ సింగ్ గిన్నెల విద్యాసాగర్ ఎక్కల్ దేవీ రవి రఘు గుండేటి ఆనంద్ ప్రవీణ్ శంకర్ రమేష్ కోనేటి వెంకటేష్ కొత్త రాజు గిరిధర్ వాకర్స్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేయాలి.

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**



కుత్బుల్లాపూర్, మే 7,(వుదయం ప్రతినిధి),పహల్గం ఉగ్రదాడికి ప్రతీకారంగా మంగళవారం అర్ధరాత్రి పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిక్షణా శిబిరాలపై భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ దాడులపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే స్పందిస్తూ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మానవాళికి నష్టం కలిగించే ఏ ఉన్మాదం, ఉగ్రవాదం లాంటి ఏ చర్య అయినా కూకటివేళ్ళతో పెకిలించి వేయాలి. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేసేందుకు తమ ప్రాణాలను పనంగా పెట్టి వీరోచితంగా పోరాడిన భారత సైన్యానికి అండగా ఉందాం అని, భారతీయుడైనందుకు గర్విస్తున్నాను అని తెలిపారు. జైహింద్... జై భారత్...

## హరిత హోమ్స్ కాలనీ అధ్యక్షులుగా హరికిరణ్



జగిత్యాల మే 07 (వుదయం ప్రతినిధి) హరిత హోమ్స్ కాలనీ అధ్యక్ష కార్యవర్గ ఎన్నికలు బుధవారం జరుగగా ఆ కాలనీ అధ్యక్షులుగా భైరం హరికిరణ్ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి రాజమల్లయ్య ప్రకటించారు అలాగే ప్రధాన కార్యదర్శి గా సమిండ్ల రాజేష్ కోశాధికారిగా కాసం రాజశేఖర్ ఉపాధ్యక్షులు గా బీమనాతి లక్ష్మణ్ సహాయ కార్యదర్శి గా ధాత్రిక రాజు గౌరవాధ్యక్షులుగా నూనే శ్రీనివాస్ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ప్రకటించారు గౌరవ సలహాదారులుగా రాజమల్లయ్య రమేష్ నియమితులయ్యారు నూతన కార్యవర్గం రెండు సంవత్సరాలపాటు కొనసాగుతుందని ప్రకటించారు

## జయలక్ష్మిపురంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం



సత్తుపల్లి మే 7 (వుదయం ప్రతినిధి ) వేంసూర్ మండల పరిధిలోని జయలక్ష్మి పురం లో మా ఇంటి మణిదీపం కార్యక్రమంను ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు . ఈ సందర్భంగా గాదె కళ్యాణి చంద్రశేఖర్ దంపతులకు ఆడపిల్ల జన్మించిన సందర్భంగా మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు శాలువాతో సన్మానించి , కలెక్టర్ ప్రశంసా పత్రం,స్వీట్ బాక్స్ అందజేశారు. అదేవిధంగా బాలింత తీసుకునే ఆహారం ఆరోగ్య జాగ్రత్తలు టీకాలు ఎప్పుడు వేయాలో తదితర అంశాలపై అవగాహన కల్పించారు కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఫాతిమా అంగన్వాడి టీచర్ లు రజిని ఇందిరా ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల భక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ సంకీర్తనలు

కరీంనగర్, మే07(వుదయం ప్రతినిధి): కరీంనగర్ లోని విద్యానగర్ బాల భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ దీక్షాపరులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శ్రీరామ నామ సంకీర్తనలతో పాటు భజనలు కొనసాగుతున్నాయి. శ్రీరామ సంకీర్తన అనంతరం మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ డి సంపత్ ఆధ్వర్యంలో నిత్యాన్న ప్రసాద వితరణ చేపడుతున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆంజనేయ స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పెరిగిన మిర్చి ధర..

ఖమ్మం, మే07(వుదయం ప్రతినిధి): ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో బుధవారం పత్తి, మిర్చి ధరలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. క్వింటా కొత్త మిర్చి ధర రూ. 13, 550 జెండా పాట పలకగా, క్వింటా పత్తి ధర రూ. 7, 550 జెండాపాట పలికినట్లు మార్కెట్ కమిటీ సభ్యులు తెలిపారు. నిన్నటితో పోలిస్తే కొత్త మిర్చి ధర రూ. 700 పెరగగా, పత్తి మాత్రం స్థిరంగా కొనసాగుతుందని వ్యాపారస్తులు తెలిపారు. మార్కెట్ కు వచ్చే రైతులు నిబంధనలు పాటిస్తూ క్రయవిక్రయాలు జరుపుకోవాలని సూచించారు.

### కేదార్‌నాథ్ ఆలయ సమీపంలో అశ్వారావుపేట వాసి మృతి

అశ్వారావుపేట, మే07(వుదయం ప్రతినిధి):అశ్వారావుపేట కు చెందిన గుత్తికొండ వెంకటేశ్వర్లు(47) అనే వ్యక్తి కేదార్నాథ్ యాత్రకు వెళ్ళి ఆలయం వద్ద నిద్రలోనే బుధవారం మృతి చెందాడు. 11 యాత్రలు పూర్తి చేసుకుని చివరిదైనా కేదార్నాథ్ యాత్ర ప్రారంభించి గౌరీకుండు నుంచి 17 కిలోమీటర్ల పాద యాత్ర పూర్తి చేసి ఆలయం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వేంకటేశ్వర్ల నిద్రలో మృతి చెందేడు. మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా స్వస్థానానికి తరలిస్తున్నారు

## దుబ్బాక ఎమ్మెల్యేకు మతిభ్రమించినట్టుంది

దుబ్బాక, మే07(వుదయం ప్రతినిధి): దుబ్బాక మండలంలోని సి ఎస్ ఆర్ క్యాంపు కార్యాలయంలో దుబ్బాక నియోజకవర్గం ఇన్ చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. దుబ్బాక ఎమ్మెల్యేకు మతిభ్రమించినట్టుంది. ఇందిరమ్మా ఇండ్ల మంజూరు విషయంలో అవినీతి జరిగిందని అనడం సిగ్గుచేటు. నీ సొంత గ్రామంలో 16 ఇండ్లు కేటాయించం. టిఆర్ఎస్ పాలనలో వివక్షత చూపించి తుక్కాపూర్ గ్రామానికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు.

### ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట, మే07(వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా దుద్దేడ టోల్ గేట్ నుండి సిద్దిపేట కలెక్టరేట్ వరకు కరీంనగర్ డిపో ఆర్టీసీ బస్సులో బుధవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రయాణించారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో అందుతున్న ఉచిత ప్రయాణంపై ఆరా తీశారు. ఆర్టీసీకి ప్రతి నెలా ప్రభుత్వం 330 కోట్లు చెల్లిస్తుందని తెలిపారు.